## గురుకులంలో కలెక్టర్, ఎస్పీ బస

విద్యార్థినులతో మాట్లాడుతున్న కలెక్టర్ విజయేందిర బోయి, ఎస్పీ జానకి

మహబూబ్‌నగర్ మున్సిపాలిటీ, జనవరి 4 : మహబూబ్‌నగర్ జిల్లా కేంద్రం పిల్లలమర్రి సమీపంలోని తెలంగాణ సాంఘిక సంక్షేమ మహిళా డిగ్రీ గురుకుల విద్యాలయంలో శనివారం రాత్రి కలెక్టర్ విజయేందిరబోయి, ఎస్పీ జానకి రాత్రి బస చేశారు. గురుకులంలో విద్యార్థినులకు అందిస్తున్న భోజనం మెనూ, కూరగాయలు, స్టోర్ రూం, పరిసరాలు తదితర అంశాలను పరిశీలించారు. తాజా ఆకుకూరలు, కూరగాయలు అందించాలని గుత్తేదారుకు సూచించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. విద్యార్థినులతో ముఖాముఖి మాట్లాడారు. భోధన, భోజనం నాణ్యత తదితర విషయాలు తెలుసుకున్నారు. కలెక్టర్, ఎస్పీతోపాటు బీసీ సంక్షేమశాఖ అధికారిణి ఇందిర, మహిళా శిశు సంక్షేమ అధికారిణి జరీనా బేగం, భూగర్భజల వనరుల శాఖ డిప్యూటీ డైరెక్టర్ రమాదేవి, డీఐఈవో కౌసర్‌జ హసీ, మార్కెటింగ్ అధికారిణి బాలామణి, గురుకుల విద్యాలయం ప్రిన్సిపాల్ జయప్రద రాత్రి బస చేశారు.

## బాధిత కుటుంబానికి లక్ష్మారెడ్డి పరామర్శ

మహ్మద్‌మాస్టర్ కుటుంబ సభ్యులను పరామర్శిస్తున్న మాజీ మంత్రి లక్ష్మారెడ్డి

జడ్చర్ల, జనవరి 4 : జడ్చర్లకు చెందిన తెలంగాణ ఉద్యమకారుడు, బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు మహ్మద్ మాస్టర్ అనారోగ్యంతో శుక్రవారం అర్ధరాత్రి మృతిచెందాడు. విషయం తెలుసుకున్న మాజీ మంత్రి లక్ష్మారెడ్డి హైదరాబాద్‌లోని మహ్మద్ మాస్టర్ ఇంటికి వెళ్లి పార్థివ దేహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కుటుంబ సభ్యులను పరామర్శించారు. లక్ష్మారెడ్డి వెంట జడ్చర్ల మున్సిపల్ మాజీ చైర్‌పర్సన్ లక్ష్మీర మీదర్, బీఆర్ఎస్ నాయకులు చాంద్‌ఖాన్, రవీందర్, ఇమ్ము, రఫుప తొడ్డి తదితరులు ఉన్నారు.

## ఆల శశివర్ధన్‌రెడ్డికి ఘన నివాళి



నివాళులర్పిస్తున్న మాజీ ఎమ్మెల్యే ఆల, మాజీ ఎంపీ రావుల

భూత్పూర్, జనవరి 4 : మాజీ ఎమ్మెల్యే ఆల వెంక టేశ్వర్‌రెడ్డి సోదరుడు ఆల శశివర్ధన్‌రెడ్డి ప్రథమ వర్ధంతిని మండలంలోని అన్నా సాగర్‌లో నిర్వ హించారు. ఆల శశివర్ధన్‌రెడ్డి చిత్రప టానికి ఆల వెంక టేశ్వర్‌రెడ్డి, కుటుంబ సభ్యులు పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం మాజీ ఎంపీ రావుల చంద్రశేఖర్‌రెడ్డి, మున్సిపాలిటీ చైర్మన్ సత్తూర్ బస్వరా జ్‌గౌడ్, సింగిల్‌విండో చైర్మన్ అశో కెడ్డి, వనపర్తి జెడ్పీ మాజీ చైర్మన్ వామన్ గౌడ్ మాజీ జెడ్పీటీసీలు రాజశేఖర్‌రెడ్డి, ఇంద్రయ్య సాగర్, హర్షవర్ధన్‌రెడ్డి, మౌనిక, బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు నివాళులర్పించారు.

## అధికారులు మొద్దునిద్ర వీడాలి

అధికారులతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే మధుసూదన్‌రెడ్డి

- ఇకపై గ్రామాల్లో పర్య టించాలి
- దేవరకద్ర ఎమ్మెల్యే మధుసూదన్‌రెడ్డి

భూత్పూర్, జనవరి 4 : అధికారులు ఇకపై మొద్దనిద్ర వీడి గ్రామాల్లో పర్యటించి ప్రజా సమస్యలపై దృష్టి సారించాలని దేవరకద్ర ఎమ్మెల్యే మధుసూదన్‌రెడ్డి అన్నారు. శనివారం మండలంలోని పోతులమడుగు శివారులోని మినీ స్టేడియంలో అధికారులతో ఎమ్మెల్యే గ్రామాల అభివృద్ధిపై సమీక్ష నిర్వ హించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సమస్యలను పార్టీ నాయకులే చెప్తున్నారు తప్పా అధికారులెవ్వరూ స్పందిం చడం లేదని అన్నారు. కార్యాల యాలకే పరిమితం కాకుండా ప్రజలు ఎదుర్కొం టున్న సమస్యలను తెలు సుకొని పరి ష్కారానికి కృషి చేయాలన్నారు. కలెక్టర్ నిత్యం ఏదో ఒక మండలంలో పర్య టిస్తొర ని, అందరూ కలిసికట్టుగా పనిచేస్తేనే అభివృద్ధి సాధ్యపడుతుందన్నారు. అనంతరం 32 కల్యా ణలక్ష్మి చెక్కులను లబ్ధిదారులకు పంపిణీ చేశారు. అనంతరం పీఆర్టీయూ(టీఎస్) క్యాలెండర్ ఆవిష్కరించారు. కార్యక్రమంలో ట్రాన్స్‌కో ఎస్ఏ చంద్రమౌళి, ఏడీ చంద్ర శేఖర్, పీఆర్ డీఈ లక్ష్మణ్‌గౌడ్, ఎంపీడీవో ప్రభాకరాచారి, తాసీల్దార్ రెహమాన్, ఏఈలు పాల్గొన్నారు.

### విద్యార్థులకు సామగ్రి పంపిణీ

హన్వాడ, జనవరి 4 : మండలంలోని మునిమోక్షం పాఠశాలలో స్ఫూర్తి మిత్ర బృందం ఆధ్వర్యంలో రూ.లక్ష విలువగల వస్తు వులను బహూకరించారు. విద్యార్థులకు అవసరమైన టీవీ, స్కూల్ బ్యాగులు, ప్లేట్లు, వాటర్ బాటిళ్లు, పరీక్ష ప్యాడ్లు, పలకలు, పెన్సులు, పెన్సిళ్లు, స్కేళ్లు తదితర వస్తువులను అందజేశారు. ఎంఈవో గోపాల్ నాయక్, ఉపాధ్యాయ స్ఫూర్తి మిత్ర బృందాన్ని అభినందించారు.

### కల్యాణ మండపం నిర్మాణానికి విరాళం

జడ్చర్ల, జనవరి 4 : మండలంలోని పర్వ తేశ్వరస్వామి ఆలయ కల్యాణ మండప నిర్మాణానికి శనివారం తిమ్మాజిపేట మండలం బుద్దసముద్రం గ్రామానికి చెందిన నాగ హైమావతి, మహాలింగం దంపతులు రూ.2,51,000 విరాళం అంద జేశారు. కార్యక్రమంలో ఆలయ అభివృద్ధి కమిటీ అధ్యక్షుడు గోపాల్, దామోదర్, చెన్నయ్య, పర్వతాలు తదితరులు ఉన్నారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

రియల్ ఎస్టేట్
★ ప్రజా రియల్ ఎస్టేట్ కల్వకుర్తి టౌన్‌లో ప్లాట్లు మరియు ఇండ్లు అమ్మదలచిన వారు, కొనదలచిన వారు సంప్రదించండి.
సెల్: 9059211546.
NT-MBNR

ప్రకటన
క్లాసిఫైడ్ ప్రకటనకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

To Book your Classified
4 lines Advt
Rs. 200/-
Only (B/W)
Additional Line
50/- Only
For Advertisement Enquiry
Please Contact...
9182777641
9182777654
9182777748

# సైన్స్ ప్రాముఖ్యతను తెలుసుకోవాలి

- నారాయణపేట కలెక్టర్ సిక్తా పట్నాయక్

బహుమతులు అందజేస్తున్న కలెక్టర్ సిక్తా పట్నాయక్

నారాయణపేట రూరల్, జనవరి 4 : జీవ మనుగడకు సైన్స్ ఎంతో అవసరమని నారాయణపేట కలెక్టర్ సిక్తా పట్నాయక్ అన్నారు. జిల్లా కేంద్రంలోని చిట్టెం నర్సిరెడ్డి మెమోరియల్ డిగ్రీ కళాశాల ఆవరణలో రెండు రోజులపాటు నిర్వహిం చిన జిల్లా విద్యా వైజ్ఞానిక ప్రదర్శన శనివారం ముగిసింది. ఈ కార్యక్రమానికి కలెక్టర్ హాజరై మాట్లా డారు. విజ్ఞాన ప్రదర్శనలతో విద్యార్థులకు ఎంతో మేలు కలు గతుందన్నారు. ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలలు ఎక్కువ మొత్తంలో పాల్గొని ప్రదర్శనలు ఇవ్వడం అభినంద నీయమన్నారు. విద్యార్థుల వినూత్న ఆలో చనను పరిగ ణలోకి తీసుకోవాలన్నారు. అనంతరం గెలుపొందిన వారికి బహుమతులను ప్రదానం చేశారు. విద్యా వైజ్ఞానిక ప్రదర్శనలు తిలకించడానికి జిల్లా నలుమూలల నుంచి 8వేల మంది విద్యార్థులు తరలివచ్చారు. కార్య క్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారి గోవింద రా జులు, జిల్లా ప్లానింగ్ అధికారి యోగానంద్, డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ మెర్సీ వసంత, జిల్లా సైన్స్ అధికారులు భానుప్రకాశ్, కనకప్ప, యాదయ్యశెట్టి, ఏఎంవో విద్యాసాగర్, సెక్టోరియల్ ఆఫీసర్ శ్రీనివాస్, నాగార్జున రెడ్డి, సీఎంవో రాజేంద్ర కుమార్ తదితరులు పాల్గొన్నారు.

### రోడ్డు ప్రమాదాలు నియంత్రణకు చర్యలు

నారాయ ణపేట టౌన్, జనవరి 4 : రోడ్డు ప్రమాదాలు నియంత్రించేలా పటిష్ట చర్యలు తీసుకోవాలని కలెక్టర్ సిక్తాప ట్నాయక్ అన్నారు. శనివారం రాష్ట్ర బీసీ, రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్, రోడ్లు భవనాల శాఖ స్పెషల్ చీఫ్ సెక్రటరీ వికా ర్‌రాజ్‌తో కలిసి రోడ్డు భద్రత వారోత్సవాల నిర్వహణపై కలెక్టర్లు, ఎస్పీలతో నిర్వహించిన వీసీలో కలెక్టర్ సిక్తాపట్నాయక్, ఎస్పీ యోగేశ్ గౌతమ్ పాల్గొన్నారు. అనంతరం అధికారులతో ఏర్పాటు చేసిన సమావేశంలో కలెక్టర్ మాట్లా డారు. ఈనెల 31వరకు జరిగే రోడ్డు భద్రతా వారోత్సవాలకు సంబం ధించిన పోస్టర్‌ను ఆవిష్కరించారు. కార్య క్రమంలో ఆర్టీవో మేఘాగాంధీ, డీఎస్పీ లింగయ్య, ఆర్‌అండ్‌బీ డీఈ రాములు, ఆర్టీసీ డిపో మేనేజర్ లావణ్య, డీఎం హెచ్‌వో సౌభాగ్యలక్ష్మి, డీపీఆర్‌వో రషీద్, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

### ఎస్పీ కార్యాలయంలో నూతన సంవత్సర వేడుకలు

వేడుకల్లో పాల్గొన్న ఎస్పీ యోగేశ్ గౌతమ్, సిబ్బంది

నారాయణపేట, జనవరి 4 : పట్ట ణంలోని ఎస్పీ కార్యాలయంలో ఎస్పీ యోగేశ్ గౌతమ్ జిల్లా పోలీస్ అధికారులు, సిబ్బందితో కలిసి నూతన సంవత్సర వేడుకలు నిర్వహించారు. కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు.

### జాతర ఏర్పాట్లపై ఎమ్మెల్యే సమీక్ష

మాట్లాడుతున్న ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి

కృష్ణ, జనవరి 4 : మండల కేంద్రంలో ఈ నెల 15వ తేదీ నుంచి నిర్వహిం చనున్న క్షీరాలింగేశ్వర స్వామి జాతర మహోత్సవానికి సంబంధిం చి ఏర్పాట్ల గురించి శనివారం స్థానిక రైతువేదికలో మక్తల్ ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి సమా ఛేం నిర్వ హించారు. జాతర ఏర్పాట్లను పకడ్బందీగా చేపట్టాలని అధికారులకు సూచించారు. కార్యక్రమంలో ఎంపీడీవో జానయ్య, తాసీల్దార్ దయాకర్‌రెడ్డి, ఎస్సై నవీద్ తదితరులు పాల్గొన్నారు.

### పేదలకు వరం కల్యాణలక్ష్మి

- పరిగి ఎమ్మెల్యే రామ్మోహన్‌రెడ్డి

చెక్కులు అందజేస్తున్న ఎమ్మెల్యే రామ్మోహన్‌రెడ్డి

మహ్మదా బాద్, జనవరి 4 : కల్యాణలక్ష్మి పేదింటి ఆడ బిడ్డలకు వరమని పరిగి ఎమ్మెల్యే రామోహ్మన్‌రెడ్డి అన్నారు. శనివారం మండల కేంద్రంలో లబ్ధిదారులకు కల్యాణలక్ష్మి, షాదీ ముబారక్ చెక్కులను అందజేశారు. అనంతరం గండీడ్‌లో నూతనంగా మంజూ ర్ చేసిన కస్తూర్బాగాంధీ పాఠశాలను ప్రారంభించారు. కార్యక్రమంలో తాసీల్దార్ తిరుపతయ్య, పీఏసీసీఎస్ మాజీ చైర్మన్ శ్రీనివా సెడ్డి, అనంతయ్య గుప్తా పాల్గొన్నారు.

### మురుగు నిల్వకుండా శాశ్వత చర్యలు

జడ్చర్ల, జనవరి 4 : మున్సిపాలిటీలోని 24వ వార్డు విద్యానగర్ కాలనీలో మురుగు నిల్వకుండా శాశ్వత చర్యలు తీసుకోనున్నట్లు కౌన్సిలర్ ప్రశాం తెడ్డి తెలిపారు. మున్సిపల్ అధికారులతో మాట్లాడి త్వరలోనే డ్రైనేజీ వ్యవస్థను ఏర్పాటు చేసి ఇబ్బందులు తొలగిస్తామని ఆయన వెల్లడించారు.

## ఒత్తిడిని జయిస్తేనే ఆరోగ్యకర జీవనం

- మహబూ బ్‌నగర్ ఎస్పీ జానకి

మాట్లాడుతున్న ఎస్పీ జానకి

జడ్చర్ల, జనవరి 4 : పోలీసు సిబ్బంది ఒత్తిడిని జయించి ఆరోగ్యంపై శ్రద్ధ చూపాలని ఎస్పీ జానకి సూచించారు. శనివారం జడ్చర్లలోని జిల్లా పోలీస్ శిక్షణా కేంద్రంలో పోలీసు సిబ్బందికి సైకాలజిస్టు డాక్టర్ లక్ష్మణ్‌తో సెమినార్‌ను నిర్వహించారు. ముఖ్య అతిథిగా ఆమె హాజరై మాట్లాడారు. నిత్యం సవాళ్లతో డ్యూటీ చేసే పోలీసులు ఆరోగ్యాన్ని కూడా కాపాడుకోవాల్సిన అవసర మున్నదన్నారు. అనంతరం సైకాలజిస్టు లక్ష్మణ్ ఒత్తిడిని ఎదుర్కొనే పద్ధతులు, ధాన్యం, యోగా గురించి వివరించారు. కార్య క్రమంలో అదనపు ఎస్పీ రాములు, ఏఆర్ అదనపు ఎస్పీ సురేశ్‌కుమార్, వర్టికల్ డీఎస్పీ సుదర్శన్, డీటీసీ ఇన్ స్పెక్టర్ రవి, ఆర్ఐలు కృష్ణయ్య, నాగేశ్, రవి, రమేశ్, ఐటీ కోర్ రాఘవేందర్ పాల్గొన్నారు.

## రాష్ట్రస్థాయి పోటీల్లో సత్తా చాటాలి

జిల్లా స్థాయి సైక్లింగ్ పోటీలను ప్రారంభిస్తున్న డీవైఎస్‌వో వెంకటేశ్ శెట్టి

మక్తల్, జనవరి 4 : ఈనెల 6వ తేదీ నుంచి హైదరాబాద్‌లో జరిగే రాష్ట్రస్థాయి సైక్లింగ్ పోటీల్లో విద్యార్థులు ప్రతిభ చాటాలని డీవైఎస్‌వో వెంకటేశ్ శెట్టి అన్నారు. తెలంగాణ రాష్ట్ర స్కూల్ గేమ్స్ కార్యదర్శి రామిరెడ్డి, నారాయ ణపేట జిల్లా విద్యాశాఖ అధికారి స్కూల్ గేమ్స్ కార్యదర్శి నర్సిం హాలు ఆదేశాల మేరకు శనివారం జిల్లా సైక్లింగ్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి గోపాలం ఆధ్వర్యంలో మక్తల్ మినీ స్టేడియం గ్రౌండ్‌లో నిర్వ హించిన జిల్లా స్థాయి సైక్లింగ్ పోటీలను ప్రారం భించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాస్థాయిలో అండర్-14, 17, 19 బాలబాలికలకు పోటీలు నిర్వ హించామన్నారు. గెలుపొందిన విద్యార్థులు ఈనెల 6 నుంచి 8వ తేదీ వరకు హైదరాబాద్ కీసరలో జరిగే రాష్ట్రస్థాయి సైక్లింగ్ పోటీల్లో పాల్గొం టారని పేర్కొన్నారు. కార్య క్రమంలో పీడీలు విష్ణువర్ధన్‌రెడ్డి, నరేశ్, ఈశ్వర్, మీనాకుమారి, విద్యాసాగర్, రాకేశ్, లావణ్య, దీపా, శ్రీలత, స్వాతి, రవీందర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

### అప్రమత్తతే శ్రీరామరక్ష

బాలానగర్, జనవరి 4 : రహదారిపై వెళ్తున్న సమయాల్లో తీసుకునే జాగ్రత్తలే మనకు శ్రీరామరక్ష అని రాయికల్ టోల్‌గేట్ నిర్వా హకులు అన్నారు. రహదారి భద్రతా వారోత్సవాల సందర్భంగా శనివారం బాలానగర్ బాలికల గురుకులంలో విద్యార్థులకు రహదారి భద్రతపై అవగాహన కల్పించారు.

### వలసవెళ్లిన వారి సర్వే పూర్తి చేయాలి

నవాబ్‌పేట, జనవరి 4 : వలసవెళ్లి జీవనోపాధి పొందుతున్న ప్రజలను గ్రామాలకు పిలి పించి ఇందిరమ్మ ఇండ్ల సర్వే పూర్తి చేయాలని ఎంపీడీవో జయరామ్‌నాయక్ పంచాయతీ కార్యదర్శులకు సూచించారు. మండలంలోని యన్మన్‌గండ్ల, రుద్రారం, దాయపంతులపల్లి, నవాబ్‌పేట, హజిలా పూల్‌లో శనివారం పర్య టించారు.

### అంబేద్కర్ విగ్రహావిష్కరణ భూమిపూజ

మిడ్జిల్, డిసెం బర్ 4 : మండలంలోని రాణిపేటలో అంబేద్కర్ విగ్ర హావిష్కర ణకు ఎమ్మార్పీఎస్, అంబేద్కర్ సంఘం, వివిధ పార్టీల నాయకులు శనివారం భూమిపూజ చేశారు. కార్య క్రమంలో మాజీ సర్పంచ్ నిరంజన్, మాజీ డిప్యూటీ సర్పంచ్ రాంచంద్రయ్య ఆంజ నేయులు తదితరులు పాల్గొన్నారు.

### స్వీట్స్‌లో జాబ్‌మేళా

దేవరకద్ర, జనవరి 4 : మండలంలోని చౌదర్‌పల్లి గ్రామ సమీపంలోని స్వీట్స్ ఇంజినీరింగ్ కళాశాలలో శనివారం నిర్వహిం చిన జాబ్‌మేళా ముగిసినట్లు కళాశాల ప్రిన్సిపాల్, డీన్ సుధాకర్ తెలిపారు. ఫినాన్స్ సర్వీస్ లిమిటెడ్ సంస్థవారు ఇంటర్వ్యూలు నిర్వ హించారన్నారు. ఇందులో 90 మంది విద్యార్థులు పాల్గొనగా, 28మంది ఎంపికైనట్లు ప్రిన్సిపాల్ తెలిపారు.

### పీఏసీసీఎస్ ఏర్పాటు చేయాలి

గండీడ్, జనవరి 4 : మహ్మదా బాద్ మండలానికి నూతన పీఏసీసీఎస్ ఏర్పాటు చేయాలని శనివారం మండల కేంద్రంలోని ప్రాథమిక వ్యవ సాయ సహకార సంఘం కార్యాలయంలో చైర్మన్ లక్ష్మీనారాయణ ఆధ్వర్యంలో తీర్మానం చేశారు.

### స్టడీ మెటీరియల్ పంపిణీ

జడ్చర్ల, జనవరి 4 : మండలంలోని గంగా పూల్ ఉన్నత పాఠశాలలో పదో తరగతి చదువుతున్న విద్యార్థులకు శనివారం స్టడీ మెటీరియల్‌ను పంపిణీ చేశారు. గాయత్రి విద్యాసంస్థలకు చెందిన చంద్రమౌళి రూ.10వేల విలువగల స్టడీ మెటీరియల్‌ను అందించారు.

# పంచాయతీ కార్మికులను పర్మినెంట్ చేయాలి

నారాయణపేట : మున్సిపల్ కాంట్రాక్ట్ కార్మికులను ఉద్దేశించి మాట్లాడుతున్న వెంకట్రామిరెడ్డి

నారాయణపేట, జనవరి 4 : మున్సిపాలిటీలో పనిచేస్తున్న కాంట్రాక్ట్, అవుట్ సోర్సింగ్ కార్మికులను పర్మినెంట్ చేయాలని, కనీస వేతనం రూ.26వేలు అమలు చేయాలని సీఐటీయూ జిల్లా అధ్యక్షుడు వెంకట్రా మిరెడ్డి, కార్యదర్శి బాల్‌రాం డిమాండ్ చేశారు. శనివారం పట్టణంలోని మున్సిపల్ కార్యాలయం వద్ద చేప ట్టిన కార్మికుల నిరసన దీక్షనుద్దేశించి వారు మాట్లాడారు. రాష్ట్రవ్యాప్తంగా మున్సిపల్ కార్పొరేషన్, మున్సిపాలి టీల్లో సంవత్సరాల తరబడి కాంట్రాక్ట్, అవుట్ సోర్సింగ్ పద్ధతిలో కార్మికులుగా పనిచేస్తున్నా ప్రభుత్వాలు వారిని పర్మినెంట్ చేయడం లేదన్నారు. 11వ పీఆర్సీలో కనీస బేసిక్ పే రూ.19వేలు ఉండగా, మున్సిపల్ ఉద్యోగ కార్మికులకు కనీస వేతనంగా రూ.16,600 మాత్రమే అమలు చేస్తున్నారని తెలిపారు. మున్సిపల్ కార్మికుల న్యాయమైన డిమాండ్లను పరిష్కరించేందుకు ప్రభుత్వం ముందుకు రావాలని, లేని పక్షంలో జనవరి 6న రాష్ట్ర వ్యాప్తంగా కలెక్టర్ కార్యాల యాల ఎదుట ధర్నా చేపడుతామన్నారు. అప్పటికీ ప్రభుత్వం స్పందిచక పోతే నిరవధిక సమ్మెలోకి వెళతామని హెచ్చరించారు. అనంతరం కమిషనర్ సునీతకు వినతి పత్రం అంద జేశారు. కార్యక్రమంలో యూనియన్ కోశాధికారి సాయిలు, నాయకులు మల్లేశ్, వెంకటేశ్, నారాయణ, అనిల్, నాగరాజు, గోపి, లింగప్ప తదితరులు పాల్గొన్నారు.

### కార్మికుల సమస్యలు పరిష్కరించాలి

మక్తల్, జనవరి 4 : మక్తల్ మున్సిపల్ కార్యాలయంలో పనిచేస్తున్న కార్మికులు తమ సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ సీఐటీయూ ఆధ్వర్యంలో మున్సిపల్ కార్యాలయం ఎదుట శనివారం ధర్నా నిర్వ హించారు. ఈ సందర్భంగా సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి గోవింద్ రాజ్ మాట్లాడుతూ కార్మికులను శ్రమ దోపిడీకి గురిచేస్తూ శ్రమకు తగ్గ కనీస వేతనాలు అమలు చేయడం లేదన్నారు. పీఎఫ్, ఈఎస్ఐ సౌకర్యాలు కల్పించాలన్నారు. గత ప్రభుత్వం జీవోనెంబర్ 60 ప్రకటించినప్పటికీ జీవోలో పేర్కొన్న కేటగిరీల వారీగా వేతనాలు కార్మికులకు 11వ పీఆర్సీ ప్రకారంగా రూ.26వేల వేతనం ఇవ్వాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం సమస్యలు పరిష్కరించకపోతే పోరా టాలు ఉధృతం చేస్తామని హెచ్చరించారు. అనంతరం సమస్యలతో కూడిన వినతిపత్రాన్ని మున్సిపల్ మేనేజర్ ఖదీర్‌కు అందజేశారు. కార్యక్రమంలో మున్సిపల్ కార్మికులు కృష్ణ, సయ్యద్ జాకీర్ హుస్సేన్, మూర్తి, వెంకటగిరి, మారెప్ప, కురు మూర్తి, రాఘవేందర్ రెడ్డి, అమర్, అనిత, బాలరాజు, ఆనంద్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

వినతిపత్రం అందజేస్తున్న కార్మికులు

### కొల్లాపూర్‌లో అంతర్జాతీయ సదస్సు

సదస్సు బ్రోచర్లు ఆవిష్కరిస్తున్న వీసీ శ్రీనివాస్

మహబూ బ్‌నగర్ కలెక్టరేట్, జనవరి 4 : పర్యావరణం, సుస్థిర అభివృద్ధి అనే అంశంపై ఈనెల 28, 29 తేదీల్లో కొల్లా పుల్ పీజీ సెంటర్‌లో రెండు రోజులపాటు అంతర్జాతీయ సదస్సు నిర్వహిస్తున్నట్లు పాలమూరు యూనివర్సిటీ వైస్ చాన్స్‌లర్ జీఎన్ శ్రీనివాస్ తెలిపారు. శనివారం పీయూ పరిపాలన భవనంలోని తన చాంబర్‌లో అంతర్జాతీయ సదస్సు బ్రోచర్లు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వీసీ మాట్లాడారు. సదస్సుకు అంతర్జాతీయంగా పేరుగాం చిన వక్తలు తమ సందేశాన్ని అందించడం తోపాటు పరిశో ధన ప్రతులు అందజేస్తారన్నారు. రత్న ఝి ఫౌండేషన్ సహకారంతో ఈ సదస్సు కొల్లాపూర్ పీజీ కళాశాలలో నిర్వహి స్తున్నట్లు ప్రిన్సిపాల్ మార్క్‌పోలోనియస్ తెలిపారు. కన్వీనర్‌గా దేవరాజు వ్యవ హరి స్తారన్నారు. కార్యక్రమంలో పీయూ అధ్యాపకులు అర్జున్‌కుమార్, పర్వతాలు, గాలెన్న, మాధురి, అరుణ్‌కుమార్, పీయూ పీఆర్వో శేకుంటి రవికుమార్ తదితరులు పాల్గొన్నారు.

### 7 నుంచి రాష్ట్రస్థాయి వైజ్ఞానిక ప్రదర్శన

జడ్చర్ల, జనవరి 4 : జడ్చర్ల మండలంలోని పోలేపల్లి సెజ్‌లో గల ఎస్వీ కేం పాఠశాలలో ఈనెల 7, 8, 9 తేదీల్లో రాష్ట్రస్థాయి వైజ్ఞానిక ప్రదర్శన నిర్వ హిస్తున్నట్లు డీఈవో ప్రవీణ్‌కుమార్, డీఎస్‌వో శ్రీనివాసులు శనివారం ప్రకటనలో పేర్కొన్నారు. వైజ్ఞానిక ప్రదర్శనకు రాష్ట్రంలోని 33జిల్లాల నుంచి ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలలకు చెందిన 2,500 మంది పాల్గొననున్నట్లు తెలిపారు. రాష్ట్రస్థాయిలో ఎంపికైన ఉత్తమ ప్రదర్శనలు జాతీయస్థాయి సైన్స్ ఫేర్‌కు పంపిండం జరు గతుందన్నారు. 300 ప్రదర్శనలు, ఆర్ఎ ఈబీవీ విభాగంలో 561ప్రదర్శనలు ఏర్పాటు చేయనున్నట్లు వివరించారు. వైజ్ఞానిక ప్రదర్శనల కోసం వచ్చే వారికి బాలుర కోసం స్వామినారాయణ గురుకులలో, బాలికల కోసం బాలానగర్ కేజీబీవీలో వసతి ఏర్పాటు చేసినట్లు తెలిపారు.

### నాణ్యమైన భోజనం అందించాలి

ఎస్సీ హాస్టల్‌ను పరిశీలిస్తున్న అడిషనల్ కలెక్టర్

గండీడ్, జనవరి 4 : ప్రభుత్వ వసతి గృహ విద్యార్థులకు మెనూ ప్రకారం భోజనం అందించాలని అడిషనల్ కలెక్టర్ శివేంద్ర ప్రతాప్ అన్నారు. శనివారం మండలంలోని వెన్నాచేడ్‌లో ఆయన ఆకస్మికంగా పర్య టించారు. ఎస్సీ బాలుర వసతి గృహం, బాలుర ఉన్నత పాఠశాలలను పరిశీలించి ఇందిరమ్మ ఇళ్ల సర్వే వివరాలను తెలుసుకున్నారు. కార్య క్రమంలో ఎంపీవో నరేందర్‌రెడ్డి, ఇన్‌చార్జి హెచ్ఎం మల్లికార్జున్, వార్డెన్ మోహన్‌రెడ్డి, పంచాయతీ కార్యదర్శి కృష్ణానాయక్, మాజీ సర్పంచు పుల్లారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

### 24 గంటలు తాగునీటి సరఫరా బంద్

మరికల్, జనవరి 4 : జిల్లాలోని 245 గ్రామాలు, రెండు మున్సిపాలిటీలకు ఆదివారం సాయంత్రం 6గంటల నుంచి సోమవారం సాయంత్రం 6గంటల వరకు మిషన్ భగీరథ తాగునీటి సర ఫరాను నిలిపివేస్తున్నట్లు భగీరథ కార్యనిర్వహణ అధికారి వెంక టెడ్డి శనివారం ప్రకటనలో పేర్కొన్నారు. మరికల్‌లోని పెట్రోల్ బంక్ వద్ద పైప్‌లైన్ లీకేజీ మరమ్మతు దృష్ట్యా తాగునీటి సర ఫరా నిలి పివేస్తున్నట్లు తెలిపారు.

### అర్హులందరికీ రైతు భరోసా ఇవ్వాలి

ధన్వాడ, జనవరి 4 : రైతులందరికీ రైతుభరోసా ఇవ్వాలని మాజీ జెడ్పీటీసీ, బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు వెంక టెడ్డి డిమాండ్ చేశారు. శనివారం కిష్టా పూల్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. కేసీఆర్ ప్రభుత్వం ఇచ్చిన విధంగా అర్హులందరికీ రైతుబంధు ఇవ్వాలన్నారు. సమావేశంలో బాలరాజు, నీల్‌రెడ్డి, మాసిరెడ్డి, వెంక టయ్య పాల్గొన్నారు.

### రోడ్డు నిబంధనలు పాటించాలి

నారాయణపేట రూరల్, జనవరి 4 : వాహనదారులు రోడ్డు నిబం ధలు పాటించాలని డీటీవో మేఘాగాంధీ అన్నారు. శనివారం ఆర్టీసీ డిపోలో జాతీయ రోడ్డు భద్రతా మాసోత్సవాల సందర్భంగా డ్రైవర్లకు రోడ్డు భద్రతపై అవగాహన కల్పించారు.

### రైతులపై నిర్లక్ష్యం తగదు

ఊట్కూర్, జనవరి 4 : రుణమా ఫీ ప్రభుత్వం అమలు చేయాలని ఏఐయూ కేఎస్ జిల్లా ఉపాధ్యక్షుడు వెంకట్‌రెడ్డి, కమిటీ సభ్యులు బాబు, అంజప్ప డిమాండ్ చేశారు. శనివారం మండలంలోని బిజ్వారం, పెద్దపొర్లలో జనవరి 9న నిర్వహించే డిమాండ్ డే వాల్ పోస్టర్లను విడుదల చేశారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు రైతాంగ సమస్యలను పట్టించుకోవడం లేదని విమర్శించారు. సాగు భూములకు రైతు భరోసా అమలు చేయాలని, వ్యవ సాయ కూలీలు, రైతులకు భూ పంపిణీ చేపట్టాలన్నారు. ఈనెల 9న అన్ని గ్రామాలు, పట్టణాల్లో నిర్వహించే డిమాండ్ డేను విజయవంతం చేయాలని పిలు పునిచ్చారు. కార్య క్రమంలో గోవిందు, నర్సింహా, బాలకృష్ణగౌడ్, లింగప్ప పాల్గొన్నారు.

### తపస్ క్యాలెండర్ ఆవిష్కరణ

ఊట్కూర్, జనవరి 4 : తెలంగాణ ప్రాంతీయ ఉపాధ్యాయ సంఘం నూతన సంవత్సరం క్యాలెండర్‌ను శనివారం సంఘం నాయకులు విడుదల చేశారు. కార్యక్రమానికి మాజీ జెడ్పీటీసీ సూర్యప్రకాశ్‌రెడ్డి, మా